

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

8 పేజీలు | బుధవారం | నవంబర్ 08,2023 | www.navatelangana.com

వన్నె తగ్గిన కమలం



- మూడు జాబితాలు పూర్తికాని లిస్టు
- పోటీ ఇవ్వలేమంటున్న కషాయ శ్రేణులు
- అధిష్టానం ఆదేశంతో బలవంతంగా పోటీ
- దూకుడు పెంచిన బిఆర్ఎస్ కాంగ్రెస్

మునుగోడు ఎన్నికలకు ముందు తెలంగాణలో బిజెపి బిఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంటుందనుకున్నారు. చివరికి బిజెపి విజయం సాధిస్తుందనే ప్రచారం జరిగింది. మునుగోడు ఎన్నికల తర్వాత బిజెపి మూడవ స్థాయికి పడిపోయింది. డిపాజిట్ అయినా వస్తుందో లేదోనన్న ఆందోళనలో శ్రేణులు ఉన్నారు. స్వయాన బిజెపి శ్రేణులే ఎన్నికల్లో దీటైన పోటీ ఇవ్వలేమని చేతులెత్తేస్తున్నారు. తప్పనిసరిగా గెలుస్తామనుకున్న కల్వకుర్తి గద్వాలలో సైతం సరైన పోటీ ఇవ్వలేకపోతున్నారు. ఇక ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య నే గట్టి పోటీ నెలకొంది.

నవతెలంగాణ-
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాస్వామ్యం బలోపేతానికి పారదర్శకత ముఖ్యం



-వనపర్తి : ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఎన్నికల్లో పారదర్శకత చాలా ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం మధ్యా హ్నం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధి.కారి వికాస్ రాజ్, స్టేట్ అబ్జర్వర్లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. నామినేషన్ల ప్రారంభ మైందన్నారు. అభ్యర్థులు సైతం ఎవరో తెలిసి పోయింది కాబట్టి ఇక ఓటర్లను ప్రలోభ పెట్టడానికి జరిగే కొంగొత్త మార్గాలను ఎప్పటికప్పుడు పసికట్టి నిర్వహించాల్సిన అవశ్యకత చాలా ఉందని హెచ్చరించారు. ఎన్నికల బాధ్య తలు నిర్వర్తిస్తున్న ప్రతి అధికారి, కిందిస్థాయి సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని ఆదేశించారు. సి.విజిల్, సువిధా యాప్, నామినేషన్ ప్రక్రియ పై సైతం సమీక్ష నిర్వహించారు. ఒక నియోజకవర్గంలో 15 కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు అయితే సరిపడా బ్యాలెట్ యూనిట్లు సమకూర్చుకొని ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న కారణాలు చూపెట్టీ సువిధ యాప్ ద్వారా వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను తిరస్కరించ కుండా అనుమతులు ఇవ్వాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ , జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

కందనూలు : ఎన్నికల నోడల్ అధికారులు వారి విధులకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ఉదయ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో, ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సీ విజిల్ పై దృష్టి సారించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇంటి వద్ద నుండి ఓటు వేసే దివ్యాంగులు సీనియర్ సిటిజన్స్ కు ఫామ్ 12 శాతంకి రేపటితో గడువు ముగియను ఉందని, అందుకు కావలసిన వారికి ఓటు హక్కును వినియోగించుకునేలా ఫామ్ 12 డిని బుధవారం నాడే అందుకు ఆఖరి రోజు ఉందన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగాన్ని వినియోగించుకునే ఎన్నికల సిబ్బంది అందరికీ పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా 4600 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో ఉన్నారని ఇప్పటివరకు 2670 మంది ఎన్నికల సిబ్బంది,800 మంది పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కు నమోదు చేసుకున్నారని తెలిపారు.ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ 100శాతం పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు.ఎం సి ఎం సి ద్వారా పత్రికల్లో వచ్చే పేడ్ వార్తలపై దృష్టి సారించాలని ఆదేశించారు.అభ్యర్థుల వ్యయ నిర్వహణపై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, అదనపు కలెక్టర్ కే సీతారామారావు, అదనపు ఎస్పీ రామేశ్వర్, ఎన్నికల పర్యవేక్షణ నోడల్ అధికారులు నర్సింగ్ రావు, డాక్టర్ లక్ష్మప్ప, రమాదేవి, కృష్ణ, దామోదర్ రావు, భాస్కర్, పత్య నాయక్, శ్రీనివాస్ బాబు, శ్రీధర్ రావు, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజు మూడు నామినేషన్ దాఖలు





నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో 5వ రోజు ఒక నామినేషన్ దాఖలు అయినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు తెలిపారు. చేన్నారం గ్రామం, రేవల్లి మండలానికి చెందిన బంకల ఎల్లయ్య తండ్రి చిన్న బాలయ్య, 40 సంవత్సరాల వయస్సు గల అభ్యర్థి ధర్మ సమాజ్ పార్టీ తరపున నామినేషన్ దాఖలు చేశారన్నారు. నామినేషన్ ప్రారంభమైన రెండవ రోజు ఒక నామినేషన్ రాగా అయిదవ రోజు అయిన మంగళవారం ఒక నామినేషన్ వనపర్తి నియోజకవర్గం నుండి దాఖలు అయినట్లు తెలిపారు.

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గం నుండి మహిళల అభ్యర్థిగా తనకు బీఆర్ఎస్ అవకాశం ఇస్తే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మొదటి మహిళా అభ్యర్థిగా ఉంటానని బీఆర్ఎస్ అధిష్టానం గుర్తించి తనకు బీఆర్ఎస్ బిఫారం ఇవ్వాలని రిటైర్డ్ ఎంఈఓ మేరమ్మ అన్నారు. మంగళవారం ఆమె అలంపూర్ నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేశారు. ఉపాధ్యాయురాలుగా, తెలం గాణ ఉద్యమ నాయకురాలిగా తనకు ప్రజా సమస్యలు తెలుసునని, ఈ నియోజకవర్గంలో 50 శాతం మహిళల ఓట్లు ఉన్నాయన్నారు. చల్లా నాయకత్వంలో పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని, దళిత సామాజిక వర్గం నుండి తనకు, తన భర్త రెడ్డి కావడం వల్ల రెడ్డి సామాజిక వర్గంతో పాటు బీసీ సామాజిక వర్గం కూడా అండగా ఉంటుందని భారీ మెజార్టీతో గెలుస్తానని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయిజ పిఎసిఎస్ అధ్యక్షులు పోతల మధుసూదన్ రెడ్డి, హుసేని, ప్రభాకర్, జంగం సరిత, రాజు, బాబు, ప్రభుదాసు, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ సెంటర్ల ఏర్పాట్లను పూర్తి చేయాలి

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రం పరిధిలోని చిట్యాల లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేస్తున్న పోలింగ్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ కు అవసరమైన అన్ని మౌలిక ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తితో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. వనపర్తి ఏ.ఎం.సి నాబార్డ్ గోదాములలో పోలింగ్ కి సంబంధించిన ఈ.వి.యం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ తో పాటు అక్కడే కౌంటింగ్ సెంటర్ కు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను సూచించారు. కౌంటింగ్ సమయంలో గ్యాలరీల ఏర్పాట్లు టేబుల్స్, బారికెడ్ ఏర్పాట్ల విషయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, ఆర్డిఓ పద్మావతి, తాసిల్దారులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-ఊర్కొండ

కష్టాలో ఉన్నవారికి కాంగ్రెస్‌పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని.. బడుగు బలహీనవర్గాలకు చెందిన పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుద్‌రెడ్డి అన్నారు. ఊర్కొండ మండల కేంద్రంతోపాటు ఊర్కొండపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భారీ సంఖ్యలో కారు దిగీ కాంగ్రెస్‌లో చేరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జనంపల్లి అనిరుధ్‌రెడ్డి ఆద్వర్యంలో ఊర్కొండ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మ్యాకల యాదయ్య, మ్యాకల శివ, మ్యాకల శ్రీని వాసులు, చిట్టీల శ్రీను, వహాబ్, వాల్మీకి నాయ కులుపెనుముకుల సురేష్, కావలి వెంకటేష్, కావలి బాలస్వామి, జడ్చర్ల శివ మరియు ఊర్కొండపేట, ఠాగూర్‌తండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ చిత్తనూరి ప్రకాష్‌గుప్తా, సుక్కాపురం అంజయ్య, మాజీ దేవాయలకమీ సభ్యులు గోపి, జంగారెడ్డి, తిరుపతిరెడ్డి, మన్సూర్, ఠాగూర్‌తండా వార్డుసభ్యులు రమేష్‌నాయక్ బీఆర్ఎస్‌లో చేరారు. జకినాలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డుసభ్యులు రమేష్‌గౌడ్, యాదగిరి గౌడ్, తెలుగు నర్సింహ్మా, మంగలి అనిల్, అమ్మపల్లితండాకు చెందిన మొత్తం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముచ్చం పల్లిలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాదారం సర్పంచ్ ద్యాప నిఖిల్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, ముచ్చర్లపల్లి సర్పంచ్ వీరెడ్డి పర్వత్‌రెడ్డి, జకినాలపల్లి సర్పంచ్ అనిల్‌రెడ్డి, యువ నాయకులు గణేష్, ఆరీఫ్, వంగ సంతోష్‌రెడ్డి, వెంకటేష్, పాల్గొన్నారు.

c m y k

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

బుధవారం | నవంబర్ 8,2023 | www.navatelangana.com

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక



మహబూబ్ నగర్ : మహబూబాబాద్ లో ఈనెల 10, 11 తేదీల్లో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఉషు (మార్షల్ ఆర్ట్స్) పోటీలకు జిల్లా కేంద్రానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ విద్యార్థులు ఎంపికైనట్లు మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్ కే.మోసిన్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెయిన్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికల్లో తమ షోటోకాన్ విద్యార్థులు అండర్-19 విభాగంలో అభిలాష్ (-56కేజీ), అండర్-17 విభాగంలో కె.రాకేశ్ (-45కేజీ), అయేషా తస్నీమ్ (-52కేజీ), రుహయా బేగం (-56కేజీ) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను మంగళవారం స్థానిక ఎంవీఎస్ డిగ్రీకళాశాల మైదానంలో సన్మానించారు. విద్యార్థులను డ్రాగన్ షోటోకాన్ కరాటే దూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలం బిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అఫ్రోజ్, మాస్టర్లు ఫహీం, మోసిన్ లు అభినందించారు. రాష్ట్రస్థాయి ఉషు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

కారు .. జోరు



రాజాపూర్ : మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం ముమ్మ రంగా సాగుతోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా॥సి. లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రచారంలో అన్ని వర్గాల ప్రజలు భారత రాష్ట్ర సమితి పార్టీకి బాసటగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల నాయకులు ముమ్మరంగా ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి భారత రాష్ట్ర సమితి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుశీల రమేష్ నాయక్, జెడ్పీటీసీ మోహన్ నాయక్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ హన్మగాళ్ల నర్సింహులు, సర్పంచ్ల సంఘం మండల్ అధ్యక్షులు బాచిరెడ్డి, ఆనంద్ గౌడ్, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం



రాజాపూర్ : మండలంలోని రంగారెడ్డిగూడ గ్రామానికి చెందిన కాటేపాగ రాములు(59) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ.5000/- ల ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీను, యాదగిరి, శేఖర్, భగవంతు, కుమార్ రెడ్డి, జంగయ్య, వెంకటేష్, పోచయ్య, రవి, నాయకులు, యువసేన సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ - 17 వాలీబాల్ జట్టుకు హర్షవర్ధన్ ఎంపిక



మహమ్మదాబాద్ : మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడల్లో రెండు సర్టిఫికెట్లు సంపాదించి, జాతీయ స్థాయిలో అండర్ -17 విభాగంలో ఎంపికయ్యారు. ఎంపికైన సంద ర్భంగా మంగళవారం సర్పంచ్ వెంకట్రామ్‌రెడ్డి, యువకులు పూల మాలవేసి, శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామం నుంచి జాతీయస్థాయి వాలీబాల్ క్రీడకు ఎంపికైన హర్షవర్ధన్‌ను యువత ఆదర్శంగా తీసుకొని క్రీడల్లో రాణిం చాలని సూచించారు. జాతీయస్థాయి ఎంపిక కావడం తల్లిదండ్రులకు గ్రామానికి, పేరు ప్రతిష్టలు తేవడం ఎంతో గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆముదాల లక్ష్మి,అంజిలయ్య ఉప సర్పంచ్ రామకృష్ణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తనిఖీ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణ సమీపంలోని బాలకిస్ట పూర్ రోడ్డు ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నరేందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్సులో తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రయాణికుల బ్యాగులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలాంటి నగదు లభించలేదని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పాలమూరులో కాంగ్రెస్ ప్రభంజనం

- కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి
- కులాల మధ్య చిచ్చు పెడుతుంది మంత్రి
- పార్టీ సీనియర్ నాయకులు ఎన్‌పీ వెంకటేష్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

బీఆర్ఎస్ ముఖ్యమంత్రి విధానాలతో పాటు స్థానిక మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అరాచకాలకు విసిగిపోయిన ప్రజలు పాలమూరులో కాంగ్రెస్‌కు పట్టం కట్టేందుకు ప్రభంజనంలా కదిలి వస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగక ప్రజల అవస్థలు పట్టించుకోని ప్రభుత్వంపై విసుగొందిన యువకులు మహిళలు ముస్లింలు అన్నీ వర్గాల వారు కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి అరాచక పాలన సాగిస్తూ సొంత ఆస్తులు కూడా పెట్టుకున్న మంత్రిపై ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. నిశ్శబ్ద విప్లవం నవంబర్ మూడో తేదీన ఓట్ల రూపంలో కాంగ్రెస్ వైపు వస్తుందని అన్నారు. ఈ నియోజక వర్గంలో రౌడీ షీటర్లు తమ పద్ధతి మార్చు కోవాలని హెచ్చరించారు. సీనియర్ నాయ కులు ఎన్‌పీ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో మంత్రి పతనం ప్రారంభమైందని , తనను తాను కాపాడుకునేందుకు ఐదు లక్షలకు పైగా కండు వాలను కప్పి కులాల మధ్య మతాల మధ్య చిచ్చు రేపుతున్నారని ఆరోపించారు. గౌడ కులస్తులందరూ ఆలోచించాలని పార్టీ మారినంత మాత్రాన ఆనంద్ గౌడ్‌ని ఎలా బహిష్కరిస్తారని ప్రశ్నించారు. అభ్యర్థి కోసం అందరం కలిసికట్టుగా పనిచేసి గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సిరాజ్ కాద్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయస్థాయికి ఎదగాలి

- మున్సిపల్ చైర్మన్ కేసి.నర్సింలు



మహబూబ్ నగర్ : జిల్లా క్రీడాకారులు క్రీడల్లో అంతర్జాతీయస్థాయికి ఎదగాలని మున్సిపల్ చైర్మన్ కేసి. నర్సింలు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎండీసీఏ మైదానంలో ఈనెల 11 వరకు నిర్వహించనున్న 2వ జలజం సత్యనారాయణ టీ-10 క్రికెట్ టోర్నీని మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ జలజం సత్యనారాయణ విద్యాభివృద్ధి, క్రీడల అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. క్రీడల్లో రాణించేవారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ఉద్యోగవకాశాలు లభిస్తాయన్నారు. క్రీడలతో మానసికంగా ఎదగవచ్చని అన్నారు. ఎండీసీఏ ప్రధాన కార్యదర్శి ఎం.రాజశేఖర్ మాట్లా డుతూ టోర్నీలో విద్యార్థులు నైపుణ్యం ప్రదర్శించాలని కోరారు. ఇటీవలే ఎండీసీఏ లీగ్‌ను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం క్రీడా జెండాను చైర్మన్ ఆవిష్కరించగా పాఠశాలల జట్ల మార్చ్ ఫాస్ట్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో లిటిల్ స్కాలర్స్ స్కూల్ డైరెక్టర్ జలజ విదుషిరాయ్, ఎండీసీఏ ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, వెంకటరామారావు, సంయుక్త కార్యదర్శి క్రిష్ణమూర్తి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి రమేష్ బాబు, పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్, లక్ష్మణ్ గౌడ్, శివరాజ్, సోహైల్, బాల్ రాజుతో పాటు పీఈటీలు వినోద్ కుమార్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



లారీ యజమానుల సమస్యలు పరిష్కరిస్తా

- మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ : రాష్ట్రం ఏర్పడిన తర్వాత లారీ యజమానులకు ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గతంలో మాదిరిగా ఆర్‌టీఏ వేధింపులు లేకుండా చేశామని, ఓవర్ లోడ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశామని అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కోయిల్ కొండ ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాటా డారు. లారీ యజమానుల, డ్రైవర్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ పర్మిట్ విధానం అమలు చేశామన్నారు. మహబూబ్ నగర్ లో వందేళ్లుగా లేని లారీ అసోసియేషన్‌కు స్థలాన్ని అందించిన ఘనత తమదేనని అన్నారు. ఎంతో కష్టపడి పనిచేస్తున్న తనను భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత యూనియన్ నాయకులపై ఉందన్నారు.జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, నాయకులు మోసిన్, రాజేందర్, ఎండి చాంద్ పాషా, జహంగీర్ పాషా, బాబూజాన్, ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్లు ఖాజా పాషా, రాషద్ తదితరులు పాల్గొన్నారు.

కీలక శాఖలన్నీ కేసీఆర్ కుటుంబ చేతుల్లోనే..

- బీసీలను విస్మరించిన బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం - ఏఐసీసీ మీడియా ఇన్చార్జి అన్షుమాన్



మహబూబ్ నగర్ : రాష్ట్రంలోని కీలక శాఖలన్ని కెసిఆర్ కుటుంబం చేతిలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మీడియా ఇన్చార్జి అన్షుమాన్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సామాన్య తెలంగాణను కాస్త కేసీఆర్ కుటుంబంగా మార్చుకొని ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా సంపాదించుకున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి 23 శాతమే ఇచ్చారని ఆరోపించారు. దీంతో రాష్ట్రంలో 15 వేల మంది బీసీలు పదవులు కోల్పో యారని తెలిపారు. తెలం గాణ జర్నలిస్టు ఫోరం నేత మాట్లాడుతూ సమాజంలో యా బైదు శాతంగా ఉన్న బీసీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగినన్ని నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్లో 50 శాతం నిధులు రావాల్సి ఉండగా అది తక్కువ నిధులు ఇస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వం 2014లో సకల జనుల సర్వే నిర్వహించి ఇప్పటివరకు ఎందుకు బయట పెట్టడం లేదని ప్రశ్నించారు. సామాజిక బాధ్యత గల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీసీ ఘనంగా చేపడతామన్నందుకు దేశవ్యాప్తంగా ఆ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ విష్ణువర్ధన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గేదెను కాపాడబోయి వృద్ధుడు మృతి

వనపర్తి రూరల్: వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో గేదెను కాపాడడానికి పోయి 70 సంవత్సరాల వయసున్న రాయిగడ్డకు చెందిన ఈరన్న మృతి చెందిన సంఘటన మంగళవారం జిల్లాలో చోటుచేసుకుంది . స్థానికుల వివరాల ప్రకారం.. బర్రెలు మేత మేస్తూ నీళ్ల తాగడానికి చెరువులోకి వెళ్లింది.. నీటిని తాగుతూ కొంత దూరం చెరువులోకి వెళ్లింది ఆ బర్రెకు మెడకు కాలుకు తాడు బిగించుకొంది. దీంతో గేదెను బయటకి తప్పించుకు ఈరన్న చెరువులోకి వెళ్ళి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు స్థానికులు పేర్కొంటున్నారు.

నవతెలంగాణ 3
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల, నారాయణపేట
బుధవారం నవంబర్ 08,2023 www.navatelangana.com

బాలల హక్కులపై అవగాహన



గట్టు : ఓ ఆర్ డబ్ల్యూ ఎస్ చైల్డ్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాల ఆవరణలో మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కిషోర బాలికలు కార్యక్రమ నిర్వహణలో భాగంగా బాలల హక్కుల చట్టంపై జెడీ ఫోకస్‌పై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో చైల్డ్ వర్కర్స్ ప్రొవైజర్ దస్తగిరి మాట్లాడుతూ బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని, అంతేకాకుండా 14 సంవత్సరాలలోపు పిల్లలకు పనిలో పెట్టుకోవడం నేరమని అన్నారు . ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఈ నెల 14న జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బహుమతుల ప్రదానం చేస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



మరికల్ : మండలకేంద్రంతో పాటు మండలంలోని పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నారా యణపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం మాధ్వార్, తిలేరు , మరికల్, గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికీ కుంభం శివకుమార్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే నని, నారాయణపేట నియోజక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికారెడ్డి, గుర్తు చేతు గుర్తు కు ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు చెప్పారు. కాంగ్రెస్‌లో చేరిన మాధవరం గ్రామ మాజీ ఎంపీటీసీ రాము , భూపాల్ రెడ్డి, కే అంజనేయులు, రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది మాజీ సర్పంచ్ దస్తన్న, కే చెన్నకేశవులు, నడిమింటి రాజు, కే కురుమూర్తి,కే నరేష్, వి చిన్నరాజు, ఉప్పు బాలయ్య, సాకలి లక్ష్మన్న, ఇస్సంగారి రాములు, పుల్లయ్యల్లో చిన్న ఆంజనేయులు, బి భీమన్న, కె విష్ణు, వీ. రాజు, యు వెంకటేష్, కే అంజనేయులు, బి బాలన్న, దేవరకద్ర తిరుపతయ్య, కావలి కేశవులు, చిన్న మైబు, పెద్ద మైబు, సి మూర్తి, ఆర్ చిన్న మొగులన్న, ఆర్ పెద్దమోగులన్న, బి రవి, కురువ రవీందర్ తదితరులు చేరారు. మరికల్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఏర్గడ్ పల్లి తిరుపతయ్య , చిత్తానూర్ నర్సింహులు, నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మరికల్ మండల అధ్యక్షులు బిల్లా గొంది వీరన్న, సీనియర్ మహిళా నాయకురాలు వినతమ్మ, సూర్య మోహన్ రెడ్డి, మాజీ యువకుల మండల అధ్యక్షులు. జె మల్లయ్య, ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య, బొంత మొగులయ్య ,జింగిడి రవి, టైసన్ రఘు, పెంట మీద సత్తయ్య పెంట మీద రాములు పెంట మీద రఘు, మంగలి రఘు, తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఓబులోనిపల్లిలో ఇంటింటి ప్రచారం

• ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి గొంగళ్ల సాహితమ్మ



ధరూర్ : మండలంలోని ఓబులో నిపల్లిలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి గొంగళ్ల రంజిత్ కుమార్ సతీమణి గొంగళ్ల సాహితమ్మ ఇం టింటి ప్రచారం నిర్వహి ంచారు. రాబోయే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుంచి బహుజన నాయకుడు సింహం గుర్తు ద్వారా పోటీ చేస్తున్నారని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగురవేయడానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా మహిళా నాయకురాలు రేణుకయాదవ్, జిల్లా నాయకులు పరశురాముడు, గోవిందు, పశుల నర్సింహులు, రిల్ల నర్సింహులు, చిన్న ఎల్లప్ప, సవారన్న, భీమన్న,వీరేష్, వేపచెట్టు నర్సింహులు,సంగలన్న, రవి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల దాఖలు

• అదనపు కలెక్టర్ అపూర్వ చౌవాన్

జోగులాంబ గద్వాల : సాధారణ ఎన్నికలలో భాగంగా ఇద్దరు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపుర్వ్‌చౌహాన్ తెలిపారు. మంగళవారం ఐ డీ ఓసీ లోని రిటర్నింగ్ అధికారి ఛాం బర్‌లో 1. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తర పున ధ రూర్ మండలం, జాంపల్లి గ్రామానికి చెందిన సుబ్బా రావు తన నామినేషన్ను అందజే శారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన గొం గళ్ల రంజిత్ కుమార్, చింతలకుంట ,కేటీ దొడ్డి మండలం నామినేషన్ పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఇద్దరి నామినేషన్‌లను రిటర్నింగ్ అధికారి పరిశీలించి స్వీకరించారు.



అలంపూర్ : అలంపూర్ రిటర్నింగ్ కార్యాలయంలో మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు ఆర్ఓ చంద్రకళ తెలిపారు. అయిజ పట్టణానికి చెందిన



రిటైర్డ్ ఎమ్ఈఓ మేరమ్మ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రతిపాదించిన అభ్యర్థుల మార్పుతో నామినేషన్ వేశారు. బీజేపీ అభ్యర్థిగా మాదన్న నామినేషన్ వేసినట్లు ఆర్ఓ చంద్రకళ తెలిపారు. నామినేషన్ పత్రాలను పరిశీలించి, ఎన్నికల అధికారులు రూ.5 వేల రూపాయలు పూజికత్తు, పార్ట్ ఏ, అఫిడవిట్, చెక్ లిస్ట్ వెరిఫికేషన్ అనంతరం వారికి రెండు సెట్లకు సంబంధించిన రశీదులు ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఆదరించి ఆశీర్వదించండి

• కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత




గట్టు : ఆదరించి ఆశీర్వదించాలని గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సరిత కోరారు. మంగళవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరోగ్య గ్రామంలో గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యరి ల్లే పల్లే తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాల్లో చాలా మంది పేదలకు ఇండ్లు లేవ ని ఆవేదన వ్యక్తంచేశారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాం క్షించారు. కాంగ్రెస్ హయాంలో నిరుపే దలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛన్లు, ఉద్యోగ అవకాశాలు తదితర సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు.రెండు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని, ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలను అమ లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మధు సుధన్ బాబు, గంజిపేట శంకర్, కృష్ణ, బెందల తిమ్మప్ప,మా బాషా, మాచెర్ల లక్ష్మణ మాజీ సర్పంచ్ కూర్వ హనుమన్న, మాజీ సర్పంచ్ నరసింహులు జయశ్రీ, మాజీ ఎంపీటీసీ అహ్మద్ అల్లి, అడివి లక్ష్మణన్న, బాల కృష్ణ, అరిగిద్ద రాజేష్, యుగెందర్, ఎండీ హుస్సేన్, రఫీ, పెందుల తిమ్మప్ప, యువ నాయకులు కుమార్, రాజేష్, మద్దే తిమ్మప్ప, గ్రామ మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి : ఎమ్మార్పీఎస్



జోగులాంబ గద్వాల : మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నవంబర్ 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ పరశురాం మాదిగలు కోరారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వరూప మహాసభ కు సంబం ధిం చిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని, ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎఫ్ అడ్వకేట్ విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మన్యం,మల్దకల్ మండల మాజీ అధ్యక్షుడు తిమ్మన్న, బల్గెర ఏసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షుడు, చింతరేవుల రాములు, ఎం. అంజనేయులు ఎమ్మేసేఫ్ జిల్లా కన్వీనర్ మహేష్, లాజర్, రాజు, బుజ్జి, కొమ్మవారి రాజు, బిజ్వారం డాన్, బాబు, కళ్యాణ్, విజయ్, సుభాష్, రాకేష్, సుధీర్, సిద్దార్థ, భాస్కర్ ,సుంకన్న పాల్గొన్నారు .

రేవంత్‌రెడ్డి సభకు తరలిన.. గట్టు మండల కాంగ్రెస్ కార్యకర్తలు



గట్టు : గద్వాలలో జరిగే రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు మంగళవారం తరలి వెళ్లారు. గట్టు మండలం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి జోగు లాంబ గద్వాల జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుప తయ్య ఆధ్వర్యంలో డీసీసీ ఉపాధ్యక్షులు వరలక్ష్మి వెంకట్‌స్వామి గౌడ్ ఆధ్వర్యంలోని సభకు తరలివెళ్లారు.

నేడు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం

జోగులాంబ గద్వాల : గద్వాల పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు జిల్లా కమిటీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవీ. రమణ హాజరు కాను న్నట్లు పేర్కొన్నారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులందరూ సమావేశానికి విధిగా హాజరు కావాలని కోరారు.

ఓటు వజ్రాయుధం : హెచ్‌ఎం



కోస్గి : ఓటు హక్కు వజ్రాయుధం అని , ఓటు విలువను కాపాడుకుందామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ అన్నారు.మంగళవారం మండలంలోని ముశ్రీఫా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల నిర్వహణ.. ఓటు హక్కు వినియోగంపై ప్రత్యక్ష అవగాహన కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మాదిరి ఎన్నికల నిర్వహణ చేపట్టారు. ఓటింగ్ ప్రక్రియలో పాఠశాల విద్యార్థులు పాల్గొని తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేశారు. సాధారణ ఎన్నికల మాదిరిగా పాఠశాలలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు, ఏజెంట్ల నియామకం, పోలింగ్ సిబ్బంది, పోలీసు బందోబస్తూ వంటి అంశాలలో విద్యార్థులు పాల్గొని ప్రత్యక్ష అవగాహన పొంది అందరిని ఆకట్టుకున్నారు. నలుగురు విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ పడగా పాఠశాల విద్యార్థి ప్రతినిధిగా 10 తరగతికి చెందిన శ్రీకాంత్ 102 ఓట్ల మెజార్టీతో విజయం సాధించాడు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖరమూర్తి, పుల్లప్ప, శకుంతల ఉపేందర్ మల్లేశం, సుధారాణి, వినీత మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా సీవీ రామన్ జయంతి

నారాయణపట టౌన్ : మండలంలోని జాజాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కాంతి కిరణాలపై పరిశోధన చేసి సైన్స్‌లో భారతదేశానికిమొదటి నోబెల్ బహుమతి సాధించిన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు , పాఠశాల అధ్యాపక బృందం , సీవీ రామన్ సైన్స్ ఫోరం అధ్యక్షులు బిజీ కనకప్ప, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భాను ప్రకాష్, ఉపాధ్యాయులు కే. విజయ కుమార్, లక్ష్మణ్, మధుసూదన్ రావు, నిర్మల, శిరీష, సురేఖ, కృష్ణవేణి, మాణిక్యప్ప, సాయికుమార్, ఆశప్ప, విద్యార్థినీ , విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

- కల్వకుర్తిలో ఎన్నికల ప్రచారం ' జోరు '
- 6 గ్యారంటీ పథకాలతో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి
- అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అంటున్న అధికార పార్టీ అభ్యర్థి
- ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ వేడుకుంటున్న ఆచారి

హోరా హోరు.. ప్రచారం జోరు



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

నియోజకవర్గంలోని అన్ని మండలాలలో అధికార పార్టీకి చెందిన అనేకమంది సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పలువురు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కల్వకుర్తి, వెల్దండ, మాడుగుల, తలకొండపల్లి ఆమనగల్లు మండల చెందిన పలువురు ముఖ్య నాయకులు సైతం కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కి మద్దతుగా ఆయన సతీమణి తో పాటు వివిధ మండలాలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిరుద్యోగ యువత, వివిధ కుల సంఘాల నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి కి అండగా నిలుస్తున్నారు.

-అభివృద్ధి సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అంటున్న అభ్యర్థి జైపాల్ యాదవ్

మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలంటూ ప్రచారం చేస్తున్నారు. ఆయనకు మద్దతుగా కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ సత్యంతోపాటు పలువురు ముఖ్య నాయకులు ప్రచారంలో పాల్గొంటున్నారు. సీఎం కేసీఆర్ 10 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే మాకు శ్రీరామరక్ష అంటూ వారు ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందు తదితర పథకాలు అధికార పార్టీ నాయకులకు ఇబ్బందికర పరిస్థితులు తెచ్చిపెడుతున్నాయి. వాటికి తోడు వివిధ మండలాలలో పలువురు అధికార పార్టీ నాయకులలో నెలకొన్న విభేదాలు బహిరంగంగా బట్టబయలు అవుతున్నాయి. ఇప్పటికే జైపాల్ యాదవ్ కు మద్దతుగా మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లు ప్రచారం నిర్వహించారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులు నెలకొన్నాయి.

-ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ వేడుకుంటున్న ఆచారి

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇప్పటికే ఐదుసార్లు పోటీ చేసి ఓటమి చెందిన బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి అంటూ ప్రజలను వేడుకుంటున్నారు. 2014 ఎన్నికలలో కేవలం 78 ఓట్లు, 2018 ఎన్నికలలో 3400 ఓట్ల తేడాతో ఓటమి చెందిన ఆచారి ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా గెల్పొందాలని ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో ఆయనకు ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం కొంత మైనస్ గా చెప్పవచ్చు ఈ ఎన్నికలలో సెంటిమెంట్ రగిలించి ప్రజల సానుభూతి పొందెందుకు ఆచారి తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఆచారి కి మద్దతుగా ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

-బీఎస్పీ అభ్యర్థిగా కొమ్ము శ్రీనివాస్ యాదవ్

కల్వకుర్తి నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల బరిలో దిగనున్నారు. నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థిగా ఆయనను బీఎస్పీ పార్టీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇటీవల ప్రకటించారు. ఆయన గత కొంతకాలంగా బిఎస్పి పార్టీ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలోనే ఆయనకు పార్టీ అవకాశం కల్పించింది. శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గంలో ఉధృతంగా ప్రచారం చేస్తున్నారు.

ఈసారి నియోజకవర్గం లో త్రిముఖ పోటీ నెలకొంది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులు ఎన్నికలలో ఓరాహెూరి తలపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అసెంబ్లీ ఎన్నికలకు గడువు మరో 22 రోజులు మాత్రమే ఉండడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులు ప్రజలను ఆకట్టుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై ఉన్న వ్యతిరేకతను సొంతం చేసుకుంటూనే సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ముందుకు సాగుతున్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బీఆర్ఎస్ గెలుపు అంటే ప్రజల గెలుపని జరిగినటువంటి జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓటేయండి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు నా పైన అసంస్కారంగా మాట్లాడిన వాళ్లకు కాలమే సమాధానం చెబుతుందని ఆయన అన్నారు ఈ నియోజకవర్గాన్ని 10 సంవత్సరాల ముందు చూపుతో డెవలప్మెంట్ చేయడం జరిగిందని ఆయన అన్నారు అనంతరం నాగం జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎవరిని పడితే వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ కొత్తగా వచ్చిన వారిని కూడా టికెట్ ఇస్తున్నారని కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి జూపల్లి చేరినంత మాత్రాన నానా హంగామా చేస్తున్నారని కర్ణాటకలో గెలిచినంత మాత్రాన ఇక్కడ కూడా వస్తారని కోడం భ్రమలో ఉన్నారని అక్కడకు ఇక్కడకు సంబంధం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీకి సమగ్రమైన ప్రణాళిక లేదని ఈ విధంగా పార్టీలు మారేటటువంటి వారు తిరిగి వేరే పార్టీలోకి పోకుండా ఉంటారా అని ఆయన ప్రశ్నించారు ఉదయపూర్ డిక్లరేషన్ ఎందుకు పక్కకు పెట్టారని ఆయన ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్కొక్కరు రెండు చోట్ల పోటీ చేయడం ప్రజలకు ఆశ్చర్యం కలిగించే విధంగా ఈ ఎన్నికలు ఉన్నాయని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించినటువంటి ఆరు గ్యారెంటీలను ప్రజలు ఏ విధంగా నమ్మాలని ఆయన ప్రశ్నించారు అదే టిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు రైతు బీమా పెన్షన్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని మన రాష్ట్రంలో కరెంటుకు నానా ఇబ్బందులు పడుతుండే వారమని నేడు మన తెలంగాణ రాష్ట్రంలో ఆ కరెంటు కష్టాలు లేకుండా కేసీఆర్ చేసి చూపించారని ఆయన అన్నారు అనంతరం రాములు మాట్లాడుతూ రావుల చంద్రశేఖర్ రెడ్డి నాగం జనార్దన్ రెడ్డి నిరంజన్ రెడ్డి మేము నలుగురం కలిసి పనిచేయడం పార్టీలో పని చేయడం చాలా సంతోషంగా ఉంది అని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నటువంటి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని ఈ ఎన్నికలలో నిరంజన్ రెడ్డికి లక్ష మెజారిటీ రావాలని లేకుంటే నాగం జనార్దన్ రెడ్డి బాధ్యత వహించాలంటూ చమత్కరించారు అనంతరం రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జరుగుతున్నటువంటి అభివృద్ధిని చూసి ఓటేయండి అంటూ నిరంజన్ రెడ్డి గెలుపు కొరకు అందరం కలిసి శ్రమిస్తామని ఆయన అన్నారు

వినూత్నంగా ఓటు పై రంగోలీలతో అవగాహన



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి ఐడిఓసి కార్యాలయంలో స్వేప్ పై అవగాహన కార్యక్రమంలో భాగంగా డిఆర్డిఏ వనపర్తి ఆధ్వర్యంలో రంగోలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరు తమ ఓటు ను వినియోగించుకొని ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవాలని రంగోలీలతో వినూత్నంగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. డిఆర్డిఏ ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో, మండల స్థాయిలలో రంగూలీలతో ఓటు హక్కు వినియోగం పై మహిళా సంఘాలతో కలసి అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని డిఆర్డిఓ అధికారులు తెలిపారు. ప్రతి ఒక్క మహిళ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత ను రంగోలీలతో అవగాహన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నిగ్ అధికారి ఎస్.తిరుపతి రావు, డిఆర్డిఓ నర్సింహులు, డిఎస్డిఓ నిషితా, అడిషనల్ డిఆర్డిఓ కె.రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌కి ప్రజలు బ్రహ్మారథం

- పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



నవ తెలంగాణ -కల్వకుర్తి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లిన పార్టీలకు అతీతంగా ప్రజలు బ్రహ్మరథం పడు తున్నా రని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారా యణ రెడ్డి అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాడుగుల మండలంలోని వివిధ గ్రామాలల్లో మంగళవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలో భారీ ర్యాలీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి నారాయణరెడ్డి మాట్లాడుతూ సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతగానితనం వల్ల కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ఎంతో వెనుకబడిపోయిందని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఎట్లుంటదో చేసి చూపిస్తాను అని చెప్పారు. సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్య అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా కొన్ని ప్రాంతాలకు మాత్రమే సాగునీరు అందుతుందని, పాలమూరు ఎత్తిపోతల పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయించి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు సాగునీరు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పేద ప్రజల ందరికీ ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. 6 గ్యారంటీ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితుల వుతు న్నారని కాంగ్రెస్ పార్టీకి స్వచ్ఛందంగా ఓటు వేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. అధికార పార్టీ నాయకులు చెప్పే మాయమాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధికార పార్టీ అభ్యర్థికి గుణపాఠం చెప్పేందుకు నియోజకవర్గ ప్రజలు ఇప్పటికే నిర్ణయిం చుకున్నారని అన్నారు.



ప్రగతికి తొలిమెట్టు 'ప్రశ్న '



నవ తెలంగాణ
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

జాతీయ శాస్త్రీయ దృక్పథ ప్రచార ఉద్యమంలో భాగంగా "ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న " పేరుతో జన విజ్ఞాన వేదిక తెలంగాణ ,మహబూబ్ నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పలు ప్రాంతాల్లో గోడపత్రికల ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించారు. సివి. రామన్ జయంతిని పురస్కరించుకొని ఈనెల ఏడో తేదీ నుంచి జాతీయ సైన్స్ దినోత్సవమైన ఫిబ్రవరి 28 వరకు ప్రజల్లో, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే పలు కార్యక్రమాలు చేపట్ట నున్నట్లు జేవీవీ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యద ర్శులు బి.అశోక్ గౌడ్ వేణుగోపాల్ వర్మ ఈ సంద ర్భంగా వెల్లడించారు. ఇందులో భాగంగానే మంగ ళవారం ఉదయం ట్యాంకుబండ్‌ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి ఆర్థోపెడిక్ శాఖా ధిపతి ప్రొఫెసర్ డా. రామకిషన్ పోస్టర్ను ఆవిష్కరించారు.జిల్లా కోర్టులో బార్ అసోసి యేషన్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, పబ్లిక్ ప్రాస క్యూటర్ జనార్ధన్, జెవీవీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, ఇతర న్యాయవాదులు పోస్టర్లను ఆవిష్కరించారు. స్థానిక ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్, అధ్యా పకుల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జె.వి.వి ప్రతినిధులు ప్రహ్లాద రెడ్డి, శ్రీచరణ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.




ఎన్నికల విధుల్లో సెక్టర్ అధికారుల విధులు కీలకం

నవతెలంగాణ- కందనూలు

ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులది కీలకపాత్ర అని శిక్షణ పర్యవేక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఎంతో ముఖ్యనవని అన్నారు. నాగర్ కర్నూల్ ఐడీవోసీలో మంగళవారం ఏర్పాటు చేసిన సెక్టార్ అధికారుల మొదటి విడత శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల విధులకు సెక్టార్ అధికారులకు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో వారికి శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. రిటర్నింగ్ అధికారులకు ఈ సెక్టార్ అధికారులు అనుసంధానమై ఉంటారని అన్నారు. ఒకో రిటర్నింగ్ అధికారి కింద 20 నుంచి 30 సెక్టార్లు ఉంటాయని, ఒకో సెక్టార్ అధికారికి 10 నుంచి 20 పోలింగ్ కేంద్రాల పరిధి ఉంటుందని అన్నారు. సెక్టార్ అధికారులకు ఎన్నికల సమయంలో మెజిస్టీరియల్ అధికారాలు ఉన్నాయన్నారు. సెక్టార్ అధికారులు తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్నీ సందర్శించి వసతులను, ఓటర్లకు అనుకూలతలను పరిశీలించాలని, ఈవీఎంల నిర్వహణపై పూర్తిస్థాయిలో సన్నద్ధత ఉండాలని సూచించారు. ఈవీఎంల పనితీరుపై ప్రతి సెక్టార్ అధికారికి పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఈవీఎంలపై చంద్రశేఖర్ ఈవీఎంలపై మాస్టర్ ట్రైనర్ రాఘవేందర్ శిక్షణ అందించారు

విజయులకు దక్కిన బీఆర్ఎస్ బీఫారం

- మాట నెగ్గించుకున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి
- సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం దారి ఎటు ?



నవ తెలంగాణ -అలంపూర్

అలంపూర్ నియోజకవర్గ భారతీయ రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) బీఫారం కేటాయింపులో చివరి వరకు ఉత్కంఠ కొనసాగింది. అలంపూర్ టికెట్ కోసం సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంతో మాజీ ఎంపీ మంద జగనాదం కుమారుడు మంద శ్రీనాథ్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బండారి భాస్కర్, స్థానిక నాయకులుగా ఉన్న పలువురు నాయకులు ఆశించారు. ఎట్టకేలకు నియోజకవర్గ ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తల్లో నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది.

బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు 119 స్థానాల గాను 115 స్థానాలకు మొదటి జాబిత అభ్యర్థులను ప్రకటించారు. అలంపూర్ నియోజక వర్గం అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ విఎం అబ్రహ ంను పేరును మొదటి జాబితాలోనే ప్రకటి ంచారు. అబ్రహంకు బి ఫారం ఇవ్వరా దంటూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి వర్గం వ్యతిరేకించడంతో అబ్రహంకు బి ఫారం దక్కలేదు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి బలపరిచిన పుల్లూ రు గ్రామానికి చెందిన విజయుడికి బిఆర్ఎస్‌బి ఫారం దక్కింది. బి ఫారం ను మంగళవారం కేటీఆర్ విజయుడు కి అందజేశారు. దీంతో ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి తన మాట నెగ్గిచ్చుకున్నాడంటూ నియోజకవర్గంలో చర్చ మొదలైంది.



జోరుగా సాగిన ప్రచారం.......

అలంపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ బి ఫారం తనకే దక్కుతుందనే నమ్మకంతో ఎమ్మెల్యే అబ్రహం, ఎమ్మెల్సీవర్గం చేస్తున్న ప్రచారాలకు తగ్గకుండా కార్యకర్తలకు మనోధైర్యం నింపుతూ ప్రచారం కొనసాగించాడు. తాను చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని, ప్రజలకు తనపై ఉన్న ఆధారా భిమానాలే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తా యని చివరిదాకా బి ఫారం కోసం ప్రయత్నం కొనసాగించాడు.



సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం దారి ఎటు...?

ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ పై 44 వేల 679 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో అబ్రహంకు బీఆర్ఎస్ టికెట్ దక్కుతుం దనుకున్న అబ్రహం వర్గ కార్యకర్తల్లో అసంతృప్తి నెలకొంది. నియోజకవర్గ ప్రజలు కార్యకర్తలు అబ్రహం దారి ఎటు అంటూ చర్చించుకుంటున్నారు.

వన్నె తగ్గిన కమలం

- మూడు జాబితాలు అయినా పూర్తికాని లిస్టు
- పోటీ ఇవ్వలేమంటున్న కషాయ శ్రేణులు
- అధిష్టానం ఆదేశంతో బలవంతంగా పోటీ
- దూకుడు పెంచిన బీఆర్ఎస్ కాంగ్రెస్



నవతెలంగాణ -
మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కమలం వాడి పోయే పరిస్థితి నెలకొంది. బీఆర్ఎస్ బీజేపీ పార్టీలకు చెందిన అభ్యర్థులను ఇదివరకే ప్రకటన చేయగా బీజేపీ నుంచి పోటీ లో నిలపడానికి అభ్యర్థులు కరువయ్యారు. ప్రధానంగా బిజెపి జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ గద్వాల నుండి అసెంబ్లీకి పోటీ పడతారని అందరు అనుకున్నారు. ఇక్కడ జరుగుతున్న రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే బిజెపి గెలవడం కష్టమనే నిర్ణయానికి వచ్చారు. అందుకే బీసీ సామాజిక వర్గానికి గద్వాల స్థానాన్ని వదిలిపెడుతున్నామన్న కారణం చెప్పి డీకే అరుణ పోటీ నుండి తప్పుకున్నారు. ఇప్పుడు గెలుస్తామనుకున్న స్థానం నుండి కనీస పోటీ కూడా ఇవ్వలేకపోతున్నారు. కల్వకుర్తిలో ఐదు సార్లు బిజెపి నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడి పోయిన ఆచారి ఈసారి కూడా తలపడు తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి మధ్య పోటీ తీవ్రంగా ఉంది. ఐదు సార్లు ఓటు వేసిన ఆచారిని మరోసారి ఓటు వేయడానికి ఎముకత వ్యక్తం చేస్తున్నారు. అచ్చంపేట పరిస్థితి కూడా అలాగే ఉంది. ఇక్కడి నుండి బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీపడుతున్న గువ్వల బాలరాజు కాంగ్రెస్ తరపున పోటీపడుతున్న మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మధ్యనే పోటీ ఉంది. ఇక్కడి నుండి బిజెపి అభ్యర్థిగా పోటీపడుతున్న సతీష్ మాదిగ పట్ల పెద్దగా ఆదరణ లేదు. వ్యక్తిగతంగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టినప్పటికీ రెండు ప్రధాన పార్టీల మధ్య సతీష్ మాదిగ గెలవడం కష్టమే. ఇక మహబూబ్ నగర్ నుండి బిజెపి అభ్యర్థిగా మాజీ ఎంపీ జితేందర్ రెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి తలపడుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థి ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఎన్నం శ్రీనివాసరెడ్డి మధ్య జరిగే పోటీలో మిథున్ రెడ్డి ప్రభావం నామ మాత్రమే. జడ్చర్ల నుండి ఎన్టీ రామారావును ఓడించిన జే చిత్తరంజన్ దాస్ తలపడుతున్నారు. ఇటీవలే పరిచయమై జడ్చర్లకు వచ్చిన అతనికి ప్రధాన ప్రతిపక్ష అధికార పార్టీల మధ్య జరిగే పోటీలో బిజెపి ప్రభావం ఉండకపోవచ్చు. తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెతో పాటు అనేక ఉద్యమాలు నడిపిన ఆర్టీసీ యూనియన్ చైర్మన్ అశ్వత్థామ రెడ్డి వనపర్తి నుండి పోటీ పడు తున్నారు. కొల్లాపూర్ నుండి ఎల్లేని సుధాకర్ రావు గద్వాల నుండి బలిగర శివారెడ్డి ,నారా యణపేట నుండి రతన్ పాండు రెడ్డి, మక్తల్ నుండి జలంధర్ రెడ్డి పడుతున్నారు.

ఖరారు కాని స్థానాలు స్థానాలు మూడు

బీజేపీ నుంచి ఇంకా మూడు స్థానాలు ఖరారు కాలేదు. దేవరకద్ర, అలంపూర్, నాగర్ కర్నూల్ నియోజకవర్గం బీజేపీ నుంచి ఇప్పటికి అభ్యర్థులను ఖరారు చేయలేద. అభ్యర్థులను ఖరారు చేసినప్పటికీ కొన్ని నియోజకవర్గాల్లో నామ మాత్రమే ప్రభావం ఉంటుందినే ప్రచారం జరుగుతుంది. మక్తల్ మహబూ బ్‌నగర్, కల్వకుర్తి ,నారా యణ పేటలో బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొనే అవకాశాలు ఉన్నాయి. మిగతా స్థానంలో బిజెపి ప్రభావం నామ మాత్రమే.

ఫలించిన మేఘారెడ్డి కృషి



నవతెలంగాణ - వనపర్తి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దమందడి ఎంపీపీ తూడి మెఘా రెడ్డి కృషి ఎట్టకేలకు ఫలించింది. తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉంటానంటూ పార్టీలో చేరిన నాటి నుంచి ఇటు కార్యకర్తలను సమీకరించడంలోని, అటు అధిష్టానం పిసిసి అభిమానాన్ని చురగొ నడంలోనూ ఆయన ప్రత్యేక వరవడిని అను సరించారు. దీంతో వనపర్తి నియోజకవర్గం లో అవసరం దశలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి మెగా రెడ్డి చేరికతో జీవసత్వాలు వచ్చినట్లు అయింది. ఫలితంగా పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు ఒక తాటి పైకి వచ్చి మేఘారెడ్డిని తమ అభ్యర్థిగా ప్రకటించుకున్నారు. వారి మద్ద తుతోనే రాష్ట్రంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తో పాటు అధిష్టానం పెద్దలైన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గేను బిఆర్ఎస్ అసమ్మతినేతలైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావుల వెంట వెళ్లి వారి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. అంతేకాకుండా పార్టీలో ఉన్న మాజీమంత్రి, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డిని, అటు యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డిని కలుపుకుంటూ క్యాడర్లో నూతన ఉతేజాన్ని నింపారు. దీంతో మేఘారెడ్డి బలమైన నాయకునిగా కాంగ్రెస్ అభ్యర్థిగా వార్తల్లోకి ఎక్కారు. అది గాక నిరంతరం స్థానిక మంత్రి నిరంజన్ రెడ్డిని వ్యతిరేకిస్తూ స్థానికులే వనపర్తిని పాలించాలని డిమాండ్ చేస్తూ సేవ్ దావనపర్తి పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఇటు యువతను అటు రైతులను ఏ కష్టం వచ్చినా ఆదుకుంటూ అధిష్టానం మెప్పు పొందారు. దాని ఫలితంగానే వనపర్తి నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉండాలంటూ పార్టీ సీనియర్ నాయకులు పట్టుబట్టారు. పిసిసి అధిష్టానం ప్రకటించిన అభ్యర్థుల రెండో జాబితాలో మాజీ మంత్రి చిన్నారెడ్డి పేరును ప్రకటించినప్పటికీ, అసమ్మతి వర్గం రెబల్ గారి నాయనా పోటీ చేసేందుకు మేఘారెడ్డిని ప్రోత్సహించడంతో అధిష్టానం దిగి వచ్చింది. ఫలితంగా సోమవారం ప్రకటించిన కాంగ్రెస్ అభ్యర్థుల మూడో జాబితాలో చిన్నారెడ్డిని తప్పిస్తూ మేఘ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించి బీఫామ్ ఇవ్వనున్నట్లు నిర్ధారించారు. దీంతో వనపర్తి కాంగ్రెస్ పార్టీలో ఏర్పడ్డ సందిగ్ధతకు తెరపడింది. అభ్యర్థి ప్రకటనతో మెగా రెడ్డి ప్రత్యేక పూజలు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తూడి మేఘరెడ్డి మంగళవారం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆయన శ్రీరంగాపురం మండల కేంద్రం లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు నాచహాల్లి, కంచిరావుపల్లి, కంబల్లాపురం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. అనంతరం పెబ్బేరు మీదుగా బీచుపల్లి వెళ్లే సమయంలో పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు నాయకులు పెబ్బేరు పట్టణ చౌరస్తాలోనీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరిన వారు పార్కులో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బీచ్ పల్లి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి రంగాపురం గ్రామానికి వెళ్లారు గ్రామానికి వచ్చిన ఆయనకు రంగాపురం గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడే కొద్దిసేపు గ్రామస్తులతో మాట్లాడిన ఆయన తనను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అందుకు సహకరించిన ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గౌరవ చిన్నారెడ్డి గారికి . టీపీసీసీ అధ్యక్షులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరంకు మద్దతుగా తోబుట్టువుల ప్రచారం

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని రాంనాయక్ తండాలో మంగళవారం నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్‌కు ఓటు వేయాలనితో బుట్టువులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరుగుతూ గిరిజన సోదర సోదరీమణులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ప్రచారం చేశారు. అదేవిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, సిఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని రైతుబంధు, రైతు భీమా, కల్యాణలక్ష్మి, షాది ముబరాక్, సిఎంఆర్ఎఫ్, ఎల్వోసిలు, ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని బీఆర్ఎస్ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత కొల్లాపూర్ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పని చేసే వారికే తిరిగి పట్టం కట్టాలని, మరొక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.



బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు కరువు

ఉప్పునుంతల : మండలం పరిధిలోని గువ్వలోనిపల్లి గ్రామంలో మంగళవారం ఎన్నికల ప్రచారంలో అచ్చంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గువ్వల బాలరాజు సీబీ తండా, పెనిమెళ్ళ, పూర్యా తండా, కృష్ణవరం, గువ్వల్లోనిపల్లి, బావుల కాడి గుడిసెలు, లతీపూర్, ఈరేట్వనిపల్లి, పిరటంపల్లి, గ్రామాలలో ప్రచారంలో పాల్గొన బాలరాజు ప్రచారానికి గ్రామాలలో ప్రజలు మొగ్గు చూపడం లేదని తెలుస్తోంది. గువ్వలోనిపల్లి గ్రామంలో బాలరాజు ప్రచారం కొనసాగుతుండగా మరోవైపు మహిళలు పదేండ్లు గడిచిన బీఆర్ఎస్ హామీలపై అభివృద్ధి పట్ల ఇండ్లు వచ్చాయా, రేషన్ కార్డులు పదేళ్లు గడిచిన ఇయ్యకపోతిరని సంతృప్తిగా ఒకరికి నొకరు ఘాటుగా చర్చించుకుంటున్నారు. అక్కడే ఉన్నా కార్యకర్తలు, గువ్వల బాలరాజు గన్‌మెన్ మహిళలకు సర్ది చెప్పే విధంగా ప్రయత్నించారు. అయినప్పటికీ గన్మెన్‌ను ప్రశ్నించారు.

నేడు డయల్ యువర్ డీఎం

కందనూలు : డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం 4గంటల నుండి 5గంటలకు నిర్వహించనున్నట్లు నాగర్‌కర్నూల్ ఆర్టీసీ డిపో మేనేజర్ తెలిపారు. నాగర్ కర్నూల్ డిపో పరిధిలో గల ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని డిపో అభివృద్ధికై మీ సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఫోన్ నెంబర్ 9959226288 ఫోన్ చేసి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

బీఎస్పీతోనే అనగారిన వర్గాల అభివృద్ధి

తెలకపల్లి : అణగారిన, బడుగు బలహీన, మైనార్టీ వర్గాల అభివృద్ధి బహుజన్ సమాజ్ పార్టీతోనే సాధ్యమని బీఎస్పీ మండల అధ్యక్షులు రెడ్డపాకుల శివశంకర్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకులు సృజన, మోహన్ రెడ్డి, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథ ప్రచారోద్యమ పోస్టర్ విడుదల

కొల్లాపూర్ : జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రగతికి తొలిమెట్టు ప్రశ్న ప్రచారోద్యమ పోస్టర్‌ని మంగళవారం ఎన్టీఆర్ చౌరస్తాలో కొల్లాపూర్ జనవిజ్ఞాన వేదిక తాలుకా కమిటీ ఆధ్వర్యంలో తాలుకా అధ్యక్షులు మహిమూద్ చేతుల మీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో తాలుకా కార్యదర్శి రమణ, డివిజన్ ప్రచారకర్త జలకం మద్దిలేటి, హెచ్‌డబ్ల్యుఓ సతీష్, యుటిఎఫ్ భాద్యులు శంకర్, మహేష్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేందర్, రిటైర్డ్ ఉపాధ్యాయులు వసంతకుమార్ పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్ గెలుపుకు పని చేయాలి

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్ యాదవ్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని బైరాపూర్ సర్పంచ్ దార్ల కుమార్ అన్నారు. మంగళవారం వెల్దండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపులో ప్రతి టీఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సర్పంచులు శ్రీను నాయక్, అంజి నాయక్, మండల రైతుబం ధు అధ్యక్షుడు భాస్కర్ రావు, నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్, నాయకులు బాల్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం

వెల్దండ : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ దేవాలయం నిర్మాణం కోసం గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు కేషమళ్ళ కృష్ణ మంగళవారం ఆలయ కమిటీకి రూ.20,116 విరాళంగా అందజేశారు. కులస్తులు మెండే జంగయ్య, లింగం వెంకయ్య, కవుల శ్రీనివాస్, కగుల మల్లేష్ రూ.5వేల చొప్పున మొత్తం రూ.20వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, కుల పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..



నవతెలంగాణ -కల్వకుర్తి

మీ ఇంటి బిడ్డగా వస్తున్న ఆదరించండి అంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి ఇంటింటి ప్రచారం చేపట్టారు. తలకొండపల్లి మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో స్థానిక మహిళలతో





కలిసి మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను వివరించారు. ఆమె వెంట స్థానిక అమ్మాయిలు ఉన్నారు.

వంగూరు : అచ్చంపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని మండ ల అధ్యక్షులు పండిత్ రావు, ఎంపీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ తరపున డాక్టర్ వంశీకృష్ణకు బీ- ఫామ్ వచ్చిన సందర్భంగా వంశీకృష్ణ సతీమణి అమ్రాబాద్ జెడ్పిటిసి అనురాధ మండల కేంద్రంలో గెలవలాం బ ఆలయంలో బీ-ఫామ్ పెట్టి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్‌కు చెందిన కొందరు కాంగ్రెస్‌లో చేరారు. ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని



మొల్లచింతలపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా కాంగ్రెస్ అమలు చేసే ఆరు గ్యారెంటీలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పాల్గొన్నారు.

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం మంగళవారం గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు కేశమళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో పెద్దాపూర్ గ్రామంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజలకు అందించే 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, ఆంజనేయులు, అనిల్, రాములయ్య, జంగయ్య, బాలయ్య, రాజు, రామస్వామి, రవి, వెంకటేష్, శివ, ధనుష్, శ్రీను, యాదయ్య, శ్రీకాంత్, హరి ఎల్ లాల్ నాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ ఫలాలు : మర్రి శశిధర్‌రెడ్డి

తెలకపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ ఫలాలు సాధ్యమని బీఆర్ఎస్ యువ నాయకులు, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి తనయుడు మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని బొప్పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత పరశురాములు, పార్టీ ప్రెసిడెంట్ మేకల మల్లేష్, కుర్మయ్య, ఆటో మల్లయ్య, మాజీ సర్పంచ్ బిచ్చయ్య, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండలం, కుడికిల్ల గ్రామానికి చెందిన భాస్కర్ రావు ఆధ్వర్యంలో 50మంది కాంగ్రెస్ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని వెన్నచెర్ల గ్రామానికి చెందిన 50మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ యువ నాయ కులు మాజీ సర్పంచ్ పవన్ కుమార్, బీరం హర్షవర్ధన్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి బీరం హర్షవర్ధన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



బల్మూరు : మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఆవుల తిరుపతయ్య మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ విధానాలు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కార్యకలాపాలు నచ్చక కాంగ్రెస్‌లో తన అనుచరులతో చేరుకున్నట్లు ప్రకటించారు. మండల పరిధిలోని జినుకుంటా మైసమ్మ వద్ద డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వంశీకృష్ణ ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కాం



గ్రెస్ అధ్యక్షులు మల్‌రెడ్డి వెంకట్ రెడ్డి, మైలారం సర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రానికి చెందిన పలువురు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం(బాబు), జగదీశ్వరరావు, చలపతిరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మేస్త్రి కురుమయ్య, మిద్దె రామకృష్ణ, ఆదిరాజు, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రానికి చెందిన తగిలి బాలస్వామి, పెబ్బేటి ఎల్లయ్య, కటిక బుడ్డయ్యతో పాటు పలువురు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, సర్పంచ్ వెంకటేశ్వర్



రెడ్డి, మాజీ ఎంపీటీసీ దండు నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ దండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు అశోక్ రెడ్డి, రాములు, వార్డ్ మెంబర్స్ గడ్డి కోపుల ఎల్లయ్య, నాగరాజు, అవ్వగారి లక్ష్మయ్య, బాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ఉప్పునుంతల/పెద్దకొత్తపల్లి :

మండల పరిధిలోని తాడూరు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎడెల్లి ఆంజనేయులు, పెద్దకొత్తపల్లిలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చేల్లపాటి రాజమౌళి ఆధ్వర్యంలో ఈనెల 11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రం మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోల్మూరి ప్రభాకర్, భాస్కర్, వగ్గు బాలరాజు, దుబ్బ సాయి, వగ్గు వెంకటేష్, రాజు, భారత్, చిన్నసాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
బుధవారం | నవంబర్ 08, 2023 | www.navatelangana.com

శ్రీనివాసులు కుటుంబానికి సహాయం అందించిన వీఆర్‌ఏలు



వనపర్తి : రేవల్లి మండలం ఎస్సీ హాస్టల్లో హెల్పేర్గా పని చేస్తూ ఆకస్మికంగా మృతి చెందిన శ్రీనివాసులు కుటుంబానికి పానగల్ మండల వీఆర్‌ఏల సంఘం నాయకులు తమ వంతుగా రూ.5వేలు సహాయాన్ని భార్య అంజనమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. భార్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సురేష్ రాజు మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, రావలసిన ప్రభుత్వ బకాయిలను ఇప్పించేందుకు, అర్హత ఉన్న వారి కుటుంబ సభ్యులు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మృతి పట్ల సంతాపం తెలిపారు. పానగల్ మండల రెవెన్యూ సిబ్బంది రమేష్, నరసింహ, రామకృష్ణ, బషీర్, నాగరాజు, మల్లేష్, ఎన్. రామకృష్ణ, చందు, రేవల్లి మండలం నాగమ్మ హాస్టల్ వార్డు ప్రవీణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి పని చేస్తా



నవతెలంగాణ-వనపర్తి రూరల్

మంగళవారం హైద రాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షు లు రేవంత్ రెడ్డి నివాసంలో వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్య కర్తలతో కలిసి మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడి అనంతరం గాంధీభవన్‌లో వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన నిర్ణయానికి కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ పార్టీ గీత మాకు లక్ష్మణ రేఖ అని చిన్నారెడ్డి అన్నారు. కార్యకర్తలు అందరూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవడం మన బాధ్యత అని పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

ప్రజలకు వైద్యసేవలందించాలి



నవతెలంగాణ-వీపనగండ్ల

గ్రామాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని మండల వైద్యా అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో ఆశా డే సందర్భంగా ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో క్షయ వ్యాధిగ్రస్తుల వివరాలు, మాతా శిశు సంరక్షణ, గర్భవతుల, వివరాలు నెలవారి సమీక్షలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ ఆయుష్ డాక్టర్ హిమవర్ధన్, ఎంఎల్‌హెచ్‌పి, శ్వేత, సూపర్వైజర్‌లు కలమ్మ, నాగరత్నమ్మ, సువర్ణ, హెల్త్ అసిస్టెంట్లు రాము, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేంద్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు పరామర్శ.

నవతెలంగాణ-పెద్దమందడి

మండ లంలోని వెల్టూరు గ్రామా నికి చెందిన గొర్రె రాము లు, బలిద్పల్లి గ్రామానికి చెందిన ఎర్ర జమీన్ లక్ష్మి లు అనారోగ్యంతో మర ణించారు. విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూరు ప్రమోద్ రెడ్డి మంగళవారం పెద్దమందడి మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి మృతుల కుటుంబాలను వేరువేరుగా పరామర్శించారు. మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు.

పాలస్తీనాకు సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సంఘీభావం

నవ తెలంగాణ-వనపర్తి

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ, పాలస్తీనా కు సంఘీభావం తెలుపుతూ సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వనపర్తి కరెమ్మ గుడి సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, వనపర్తి పట్టణ కార్యదర్శి డి.కురుమయ్య పాల్గొని ప్రసంగించారు. పాలస్తీనాపై దాడులు ఆపాలని, అమెరికా అండతో అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధకాండ వల్ల 3వేల మంది చిన్నారులు, 10వేల మంది ప్రజలు మరణించారన్నారు. 28వేల మంది ప్రజలు క్షతగాత్రులు అయ్యారన్నారు. 10లక్షల మందిని శరణార్థు లుగా మారారన్నారు. వేల సంఖ్యలో ఇండ్లు నేలమట్టం అయ్యాయన్నారు. చిన్నారులు క్షత గాత్రులకు, వైద్యం అందించే గాజా ఆస్పత్రిలో జనరేటర్లకు కావలసిన ఇంధనా న్ని కూడా సరఫరా కాకుండా అడ్డుకోవడం దుర్మార్గమ న్నారు. 1914 వరకు ఇజ్రాయెల్ అనే దేశం ప్రపంచ పటం లో లేదన్నారు. పాలస్తీనా మాత్రమే ప్రపంచ పటంలో ఉందన్నారు. పాలస్తీనాలో ఉన్న యూదులు 500 ఏళ్ల క్రితం పాలస్తీనా నుండి వివిధ దేశాల్లోకి వెళ్లి స్థిరపడ్డార న్నారు. దాదాపు 1900 సంవత్సర కాలంగా తిరిగి పాలస్తీనా కు వచ్చి పాలస్తీనా భుబాగాన్ని 90శాతం ఆక్రమించార న్నారు. 1948 నుండి అమెరికా ఆయుధ సంపత్తితో ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడి చేస్తుందన్నారు. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో పాలస్తీనాపై యుద్ధం ఆపాలని 120 దేశాలు ఓటు వేశాయన్నారు. 47 దేశాలు ఇజ్రాయిల్ కు అనుకూలంగా ఓటు వేశాయన్నారు. భారతదేశం ఓటింగుకు దూరంగా ఉన్నదని గుర్తు చేశారు. అమెరికా ఆయుధ సంపత్తితో ఇజ్రాయిలకు మద్దతుగా నిలవడంతో ఇజ్రాయిల్ యుద్ధోన్మధ వైఖరి వల్ల ప్రజలు బిక్కు బిక్కు మని జీవితాలను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్షుడు జో బైడన్ ఇజ్రాయిల్ పర్యటన వల్ల వచ్చిన ఫలితం ఇజ్రాయిల్‌కు గుడ్డిగా మద్దతు ఇవ్వడ మేనన్నారు. ఇజ్రాయిల్ ను 1948 నుండి అమెరికా పెంచి పోషిస్తున్నదన్నారు. ఇజ్రాయిల్ కు అమెరికా వందల కోట్ల డాలర్ల విలువైన సహాయం, అత్యంత అధునాతనమైన ఆయుధాలు అమెరికా గుమ్మరించిందన్నారు. 23లక్షల మంది పాలస్తీనియన్లు నివసిస్తున్న గాజాపై గత 16 సంవత్సరాలుగా కొనసాగుతున్న అమానవీయ ఆంక్షలను దిగ్బంధనాన్ని సమర్థిస్తూ వచ్చిందన్నారు. పాలస్తీనియన్లు ఒకసారి ఈజిప్టులోకి ప్రవేశిస్తే ఇక వారిని గాజాకు వెళ్ళనీ యమని ఈజిప్టులోనే శరణార్థులుగా ఉండాలని ఆంక్షలు ఉన్నాయన్నారు. రాకెట్లతో వైమానిక దాడులుగా అధునాన మైన బాంబు దాడులు చేస్తున్నదన్నారు. ఆస్పత్రులపై,



ఇండ్లపై దాడులను ఎక్కుపెట్టిందన్నారు. గాజా ప్రజలకు మందులు ఆహారం అందనివ్వడం లేదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. డబ్ల్యూహెచ్‌ఓ సైతం మానవతా సాయం అత్యవసరంగా పొందాల్సిన అవసరం ఉందని అంతర్జాతీయ సమాజానికి విజ్ఞప్తి చేసిందన్నారు. ఇజ్రాయి లు యుద్ధోన్మధా వైఖరిని ప్రపంచ మానవ హక్కుల నిఘా సంస్థ విమర్శించిందన్నారు. కావున పాలస్తీనాకు సంఘీభా వంగా నిలుద్దామని పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్య వాదం అండతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండిద్దామ న్నారు. ప్రపంచ శాంతి వర్ధిల్లాలని పిలుపునిద్దా మన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జి.మదన్, పరమే శ్వరాచారి, గట్టయ్య, జి.బాలస్వామి, ఎస్.రాములు, కవిత, డి.శ్రీను, బి. కురుమయ్యా, బలపీరు, చెందు పాల్గొన్నారు.

కేసీఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

- దుష్ట పాలన అంతంలో ఉద్యమకారులు కీలకపాత్ర పోషించాలి
- కాంగ్రెస్ పార్టీకి టీజేఎస్ సంపూర్ణ మద్దతు
- తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష

నవతెలంగాణ-వనపర్తి

అమరుల త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ లో గత 10ఏండ్లుగా దోపిడి చేస్తున్న కేసీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం వల్లనే బీఆర్ఎస్ పార్టీని ఓడించగలమని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష అన్నారు. టీజేఎస్ జిల్లా అధ్యక్షులు యంఏ.ఖాదర్ పాష అధ్యక్షతన వనపర్తి జిల్లా కేంద్రంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించడంలో ఉద్యమకారుల పాత్రే కీల కం కానుందన్నారు. పేపర్ లీకులతో పాలన చేస్తూ తెలం గాణలో ఇవ్వని ఉద్యోగాలు ఇచ్చినట్లు చెపుతున్న కేసీఆర్ తప్పుడు లెక్కలను ప్రజలకు నిరుద్యోగులకు వివరించాల న్నారు. ధరణి తీసేస్తారని, ధరణి తీసేస్తే రైతులకు నష్టమ ని బెదిరిస్తున్న కేసీఆర్ మాటలు నమ్మొద్దన్నారు. ఎంతో ప్రాచుర్యం కలిగిన అభివృద్ధిని కావాలనే కాలరాచాడని, జిల్లా పేరుతో నగరాన్ని రెండు ముక్కలు చేసి చరిత్రను కావాలనే కనుమరుగు చేసిన కేసీఆర్‌ను ఓడించాలన్నాడు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో దీర్ఘకాలిక చరిత్ర, అనుభవం కలిగిన తాము దుష్ట పాలనను అంతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మద్దతు పలుకుతున్నామ న్నారు. రానున్న కాలంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగిం చాలన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేయాల న్నారు. ఉద్యమకారుల అభివృద్ధి బోర్డును నియమించడం లాంటి ముఖ్యమైన విషయాల అమలుతో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు పలుకుతున్నామని చెప్పారు. ఉద్యమకా రులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ ఏకమై బీఆర్ఎస్ దుష్టపా లనను అంతం చేయడం కోసం రానున్న 24 రోజులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఈ తెలంగాణ



ఉద్యమకారుల వేదిక తెలంగాణలో దోపిడి పాలన కొనసా గించిన బీఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలు కోరుకుంటు న్నారని ఆ ప్రజలకు ఉద్యమ నాయకులుగా నాయకత్వం వహించి దుష్ట పాలన అంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదండరామ్ లాంటి ఉద్యమకారులను అణచివేసి ఉద్యమ ద్రోహులకు అధికార పదవులిచ్చిన కేసీఆర్ నేడు ఉద్యమకా రులను బైండోవర్ పేరుతో వేధింపులు చేస్తున్నాడన్నారు. ఇంతటి దుష్ట పాలనను అంతం చేయడానికి ఉద్యమకారు లు ప్రతిన బూనాల న్నారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ కుమార్ శెట్టి, పట్టణ అధ్యక్షులు రఘు నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి శాంతారావు నాయక్, పానగల్ మండల అధ్యక్షులు సహదేవుడు, రేవల్లి మండల అధ్యక్షులు బాలునాయుడు, గణపురం మండల అధ్యక్షులు శేషగిరి రావు, వనపర్తి మండల అధ్యక్షులు పిక్కిలి బాలయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

రాయికోడులో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ !

- కాంగ్రెస్‌లో చేరనున్న సీనియర్ నాయకులు

నవతెలంగాణ-నర్వ

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీకి ఎంతో పనిచేసి సర్పంచు, ఎంపీటీసీలను గెలిపించుకొని గ్రామంలో ఎంపీపీనీ చేసుకొని ఎమ్మెల్యే కు కానుకగా ఇచ్చి పార్టీ పేరును నిలబెట్టినా కూడా గ్రామంలో కొందరు నాయకుల వలన పార్టీకి నష్టం జరుగుతోందని, పార్టీలో పని చేసే మాకు అన్యాయం జరిగిందని అధిష్టానానికి వివరించినా పట్టించుకోకపో వడంతో భంగపడ్డ బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షడు ఎం.నారాయణ రెడ్డితో పాటు పలువురు సీనియర్ నేతలు అధికార పార్టీకి గుడ్ బై చెప్పారు. పార్టీకి పని చేసిన మాకు ఎమ్మెల్యే సైతం గుర్తింపును ఇవ్వకపోవ డంతో మనస్తాపం చెంది పార్టీకి రాజీనామా చేస్తున్నామ న్నారు. దీంతో నర్వ మండలంలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలినట్లయింది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడా నికి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందులో భాగంగా సీనియ ర్ నాయకులు మంగళ వారం టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మక్తల్ నియోజకవర్గం వస్తున్న సందర్భంగా రేవంత్ రెడ్డి సభకు రాయికోడు నుండి భారీగా తరలి వెళ్లారు.

రేవంత్ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు..

మక్తల్ నియోజకవర్గంలో మంగళవారం నిర్వహిం చిన రేవంత్‌రెడ్డి బహిరంగ సభకు నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో వెళ్లారు. నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామానికి చెందిన సుమారు 500మంది కార్యకర్తలు నాయకులు రేవంత్ సభకు తరలివెళ్లారు. త్వరలోనే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్‌లో మరింత మంది చేరనున్నట్లు సీనియర్ నాయకులు పేర్కొన్నారు.



నగదు పట్టివేత

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాల రైతు వేదిక దగ్గర వాహనాల తనిఖీ చేస్తున్న సందర్భంలో రూ.3,97,000 నగదును పట్టుకున్నట్లు ఎస్సై రవి ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్వరాల గ్రామానికి చెందిన బి.రంజిత్ ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును కల్వరాల నుండి కేతపల్లి వెళుతున్న సందర్భంలో పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు నమోదు చేశామన్నారు. వీరి వెంట ఏఎస్ఐ మునీశ్వర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్



నవ తెలంగాణ - కందనూలు

ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు ఎన్నికల్లో పారదర్శకత చాలా ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్, స్టేట్ అబ్జర్వర్లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. నామినేషన్ల ప్రారంభమైందని, అభ్యర్థులు సైతం ఎవరో తెలిసి పోయింది కాబట్టి ఇక ఓటర్లను ప్రలోభ పెట్టడానికి జరిగే కొంగొత్త మార్గాలను ఎప్పటి కప్పుడు పసికట్టి నిర్వహించాల్సిన అవశ్యకత చాలా ఉందని హెచ్చరించారు. ఎన్నికల బాధ్యతలు నిర్వర్తి స్తున్న ప్రతి అధికారి, కిందిస్థాయి సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించాలని ఆదేశించారు. సి.విజిల్, సువిధా యాప్, నామినేషన్ ప్రక్రియ పై సైతం సమీక్ష నిర్వహించారు. ఒక నియోజక వర్గంలో 15 కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు అయితే సరిపడా బ్యాలెట్ యూనిట్లు సమకూర్చుకొని ఫస్ట్ లెవల్ చెకప్ పూర్తి చేసుకోవాలని సూచించారు. చిన్న చిన్న కారణాలు చూపెట్టి సువిధ యాప్ ద్వారా వచ్చిన ఆన్లైన్ దరఖాస్తులను తిరస్కరించకుండా అనుమతులు ఇవ్వాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటికేజిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటస్టిక్ సర్విలియన్ బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహిస్తున్నాయనీ వీటిని మరింత పటిష్టం చేయబో తున్నామని తెలిపారు. కేవలం రోడ్డు పై వెళుతున్న వాహనాలను చెకింగ్ చేయడమే కాకుండా ఓటర్లను ప్రలోభాలకు సంబంధించిన అన్ని అంశాల పై నిఘా పెట్టి ఛేదించే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సి.విజిల్, 1950 ద్వారా వచ్చే అన్ని ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగు తుందన్నారు. ఇంటిదగ్గరే ఓటింగ్ కు సంబంధించి నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటి వరకు 79 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు, 80 సంవత్సరాల వయస్సు పైబడిన ఓటర్ల నుంచి ఫారం 12డీ రేపటిలోగా సేకరించడం జరుగుతుందనీ తెలిపారు.కొల్లాపూర్ నియోజక వర్గంలో ఓటర్ల నమోదు కోసం తప్పుడు కేసులు బుక్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఫామ్ ఆరు ద్వారా వచ్చిన పదివేల దరఖాస్తు ఫామ్ 8 ద్వారా వచ్చిన ఐదువేల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ఆమోదించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ మాట్లాడుతూ ఎన్నికల విధులు అప్పగించిన ప్రతి అధికారి తమ బాధ్యతలను వంద శాతం నిబద్ధతతో నిర్వర్తించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. వీసీలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు అదనపు ఎస్పీ సిహెచ్ రామేశ్వర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, ఎన్నికల అందరూ నోడల్ అధికారులు ఎన్నికల విభాగపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కును వినియోగించుకోండి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ వల్లూరు క్రాంతి న్నారు. మంగళవారం స్వీప్ కార్యక్ర మంలో భాగంగా ఐ డీఓ సీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటు హక్కు నమోదు అవగాహన ప్రచార వాహనాన్ని జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజక వర్గాల్లో ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని, వంద శాతం ఓటింగ్ లక్ష్యంగా ప్రచారం చేస్తుందని పేర్కొ న్నారు. ఓట్ ఫర్ ష్యూర్" (నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను) అన్న నినాదంతో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పిం చిన హక్కు అని అన్నారు. ఓటరు చైతన్య రథం ప్రధాన ప్రదేశాలు, గ్రామాలలో , మార్కెట్స్, బస్ స్టాండ్‌లు, కాలనీల్లో, తండాలలో ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఓటు ఆయుధం అని, విలువైన ఓ టును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దని, కుటుంబీకులు, గ్రామస్తుల్లో అవగాహన కల్పించి, చైతన్యం తెచ్చే బాధ్యత యువతపై ఉందన్నారు. ఓటు హక్కు విషయంలో ప్రతి ఒక్కరూ సమానమని, అందరికి సమాన స్వేచ్ఛ, హక్కులు రాజ్యా ంగం ప్రకారం ఉంటాయని అన్నారు. ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా తెలుసుకోవాలని, ఓటు ఏ పోలింగ్ కేంద్రం, ఏ ప్రాంతంలో ఉందో తెలుసుకోవాలని, తమదే కాక, తమ సంబంధికుల ఓట్ల విషయమై విచారణ చేయా లన్నారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాల ప్రభావం లేకుండా, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణలో యువత పాల్పంచు కో వాలని సూచించారు. ఎన్నికల్లో ధన, ప్రలోభాలు ఏవైనా దృష్టికి వస్తే సి విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరా రు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌ హాన్, చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ , స్వీప్ అధికారి రమేష్ బాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కోస్గి : ప్రజల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి శాంతియుత



వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని నారాయణపేట జిల్లా అదనపు ఎస్పీ నాగేం ద్రుడు అన్నారు. మండలంలోని సమస్యాత్మక గ్రామాలైన మీర్జాపూర్,హనుమాన్ పల్లి గ్రామాల్లో జిల్లా పోలీసులు, కేంద్ర సాయుధ బల గాలతో (ఎస్ఎస్‌బీ) ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా అద నపు ఎస్పీ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంత వాతా వరణంలో నిర్వహించేందుకు ప్రజలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించే ందుకు ఫ్లాగ్ మార్చ్ చేపట్టామన్నారు. ప్రజలకు జిల్లా పోలీసులు ఎల్ల వేళలా తోడుంటారన్నారు. ప్రజలు ధైర్యంగా ఓటు హక్కును వినియో గించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో కేంద్ర బలగాలు కీలకపాత్రను పోషిస్తాయని పోలింగ్ కేంద్రాలలో సాయుద బలగాలతో కలిసి జిల్లా పోలీసు సిబ్బంది విధులను నిర్వహిస్తుంటారని తెలిపారు.ఎస్ఐ శీనివాసులు, కేంద్ర సాయుధ బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర.. రూ.12 వేలు చెల్లించాలి

- రైతు సంఘం జిల్లా నాయకులు బీ. శివన్న



జోగులాంబగద్వాల : గద్వాల నడిగడ్డ ప్రాంత పత్తి రైతులును ఆదుకోవాలని, అలాగే పత్తికి క్వింటాల్‌కు రూ. 12 వేల కనీస మద్దతు ధర చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు బీ. శివన్న డిమాండ్ చేశారు.మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ గులాబీ రంగు పురుగుతో వేలాది ఎకరాల పంట నష్టం జరిగి ందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు బీమ సౌకర్యం లేకపో వడంతో వేల రూపాలయల పెట్టుబడులు పెట్టిపెద్ద ఎత్తున రైతు లు నష్టపోయారని వాపోయారు. ఇప్పటివరకు గద్వాలలో పత్తి కొను గోలు చేసేందుకు సీసీఐ కొనుగోలు సెంటర్ ఏర్పాటు చేయక పోవడంతో రైతులు తక్కువ ధరకు పత్తిని అమ్ముకొని దళారుల చేతుల్లో మోసపోవాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాలో సీసీఐ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి అన్ని రకాల పత్తిని తేమశాతం అని నిబంధన లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కనీస మద్దతు ధర రూ. 12 వేలు చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సవారి, వీవీ నరసింహ ,మోష, సీతారాములు ,తిమ్మప్ప ,ఆంజనేయులు , రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- 9న కొడంగల్ లో కేటీఆర్ రోడ్ షో



కోస్గి : ప్రభుత్వంపై భారం పడుతున్నప్పటికీ ఏదో ఒక రూపంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత బీఆర్ఎస్‌దేనని భూగర్భ గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని జాంద్ర కమ్యూనిటీ హాల్లో ఏర్పాటును సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా దళిత బంధు, ఆసరా పింఛన్లు , రైతుబంధు 24 గంటల విద్యుత్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ఇచ్చే ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక రాష్ట్రంలోని ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి మోసపోయామని చెబుతున్నారని అన్నారు. గారడి మాటలు మాట్లాడవద్దని, ఆత్మ పరిశీలన చేసుకోవాలని రేవంత్ రెడ్డికి హితవు పలికారు. కేటీఆర్ దత్తత తీసుకోవడం వల్లనే రూ.500 కోట్లతో ఐదు మండలాలలో అభివృద్ధి పనులు వేగంగా సాగాయన్నారు. ఐదు సంవత్సరాల్లో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని ఇది నరేందర్ రెడ్డి వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉండే వ్యక్తి కావాలో హైదరాబాదుకి పరిమి తమయ్యే వ్యక్తి కావాలో ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. ఈ నెల 9న పట్నం నరేందర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా పరిశ్రమల శాఖామంత్రి కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో చేపట్టనున్నారని అన్నారు. నియోజకవర్గంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి డీకే రాములుకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్ర మంలో మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వ రరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, మున్సిపాలిటీ చైర్మన్ మేకల శిరీష రాజేష్, ఈజీఎస్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్, కౌన్సిలర్లు శ్రీనివాస్, బాలేష్, బందెప్ప, జనార్ధన్, బాల్రాజ్, వెంకట్ నర్సింహులు, ప్రసాద్, తదితరులు ఉన్నారు.



కరాటే విద్యార్థులకు సన్మానం



వెల్దండ : మండల కేంద్రానికి చెందిన కరాటే విద్యార్థులు ఇంటర్నేషనల్ త్రైకాండో ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఆదివారం నిర్వహించిన హైరేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో 9మంది కరాటే విద్యార్థులు ఒక నిమిషానికి 105 నుంచి 150 కిక్స్(లెగ్‌తో) కొట్టి వరల్డ్ రికార్డ్స్ సృష్టించిన కరాటే విద్యార్థులను మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాద గిరి శాలువా పులమాలతో ఘనంగా సత్కరించారు. వరల్డ్ రికార్డ్ సాధించినవారిలో చందు మాస్టర్, అమ్ములు, శ్రీజ, కీర్తన, లతికా, కిషోర్, అజయ్, అఖిల్, గణేష్‌లు ఉన్నారు.



ఆకస్మికంగా పాఠశాల తనిఖీ

నర్వ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు మండలంలోని పాతర్‌చెడు ప్రాథమిక పాఠశాలలను డీఆర్పీలు శ్రీకాంత్, నరేందర్‌లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహి ంచారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఎఫ్.ఎల్.ఎన్ 2.0 అమలును, విద్యార్థుల వర్క్ పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల్లోని మౌలిక భాషా, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. ఈ సందర్భంగా డీఆర్పీలు నరేందర్, శ్రీకాంత్‌లు మాట్లాడుతూ విద్యార్థుల కనీస అభ్యసన సామ ర్థ్యాల నుంచి తరగతి వారి అభ్యసన సామర్థ్యాల కోసం చేయడం కోసం ఎఫ్.ఎల్ ఎన్ 2.0 ఉందని, దాన్ని తరగతి గదిలో తప్పక టీ. ఎల్.ఎం సహాయంతో అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన. తల్లిదండ్రులు బడిఈడు పిల్లలను పాఠశాలకు పంపాలని కోరారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, బోధన విధా నాన్ని అర్థమయ్యేవిధంగా విద్యార్థులకు బోధించడంపట్ల ఉపాధ్యా యులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమీక్ష సమావేశాల్లోప్రధానో పాధ్యాయులు ఎం.మల్లేష్, పాతర్ చేడ్ వెంక టేష్, డీఆర్పీ లక్ష్మణ్, ఉపాధ్యాయులు రాజేష్, హరిశంకర్, నాగలక్ష్మి లు పాల్గొన్నారు.